





మంగళవారం 12-5-2026 పేజీలు : 7


# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి, మే 11:-

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ తెరిచి..

మిగతా 3లో...

మెదక్ (ప్రజాజ్యోతి ) 11 మే,2026 :

జనగణన 2027లో భాగంగా సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.సోమవారం ఉదయం జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు మొదటి దశ జనగణనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలోకలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి మారథాన్ వాక్ కార్యక్రమాన్ని పాల్గొని ఇంటింటి సందర్శనతో అవగాహన కల్పించారు. ప్రజల సహకారంతో కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం జనగణన ట్యాబ్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...చాలా సంవత్సరాల తర్వాత భారతదేశంలో జనగణన చేయడం జరుగుతుందని, 2021లో జనగణన జరగాల్సింది ఉంది కానీ కోవిడ్ కారణంగా జరగలేదని, స్వాతంత్రం వచ్చినప్పటి నుండి చేస్తున్న జనగణన ఇది 16 వసారి, మన తెలంగాణ...

మిగతా 4లో...

# సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకం

- -జనగణన ప్రక్రియలో అందరూ భాగస్వామ్యులు కావాలి
- -పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి . రాందాస్ చౌరస్తా వరకు మారథాన్ వాక్ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించిన కలెక్టర్
- -జనగణన ట్యాబ్లు ఆవిష్కరించిన - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




మెదక్ (ప్రజాజ్యోతి ) మే 11 :

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన మైనర్ బాలిక లైంగిక దాడి ఆరోపణల కేసులో పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని అతడిని అరెస్టు చేయాలని లేదంటే పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామణి మాజీ డిప్యూటీ స్పీకర్ డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మైనర్ బాలికపై జరిగిన ఘటన అత్యంత



మిగతా 5లో...

# బండి భగీరథ్‌ను అరెస్టు చేయకుంటే ఆందోళనకు దిగుతాం

- - కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలి
- - మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి



**కొండాపూర్ ప్రజా జ్యోతిః**
మండల పరిధిలోని గంగారం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పని ప్రదేశాలను సందర్శించి, పనుల అమలు విధానం, కార్మికుల హాజరు, పనుల నాణ్యత, మొక్కల సంరక్షణ వంటి అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పనులు ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. గ్రామస్థులతో మాట్లాడిన అధికారులు, ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే పనులను వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి కార్మికుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనల్లో డిఆర్డిఓ, అడిషనల్ డిఆర్డిఓ, ఏపీడీ, ప్లాంటేషన్ మేనేజర్, ఎంపీడీఓ, సౌమ్య గ్రామ సర్పంచ్ సరిత అశోక్, పంచాయతీ కార్యదర్శి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సువార్త కూడికల పత్రిక ఆవిష్కరణ

**రాయికోడ్ మే 11(ప్రజాజ్యోతి ) :**
మండల పరిధిలోని పిపడ్‌పల్లి గ్రామంలో మెథడిస్ట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న "రక్షణ కుటుంబాల ఆశీర్వాద సువార్త కూడికలు" కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలను ఘనంగా ఆవిష్కరించారు. ఈ ఆధ్యాత్మిక సమావేశాలు మే 23, 24 తేదీలలో గ్రామంలోని మెథడిస్ట్ చర్చిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సంఘకాపరి పాస్టర్ రవీందర్, పాస్టర్ సంజీవ్, లెమన్ ఎం. ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే స్టార్ యూత్ ప్రెసిడెంట్ ఎం. రాజ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ యాగ్రాల అనిల్‌కుమార్ మరియు సంఘ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ సువార్త కూడికల ద్వారా విశ్వాసం, ప్రేమ, ఆత్మీయత మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం దేవుని ఆశీర్వాదాలు



పొందాలని ప్రార్థిస్తూ, రాయికోడ్ మండలంలోని వివిధ గ్రామాల భక్తులకు ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సొన్నయిల దుర్గప్ప, ఎం. సంజీవ్, ఎం. విజయ్, జె. కిష్టప్ప, ఏగ్రాల రాజు, ఏగ్రాల సుదర్శన్, ఎం. పౌలు, ఎం. మోహన్, జనొల్ల అనిల్‌కుమార్, దేవదానం, ప్రశాంత్, ఎం. సునీల్, ఎం. సుమన్, ఎం. శ్రీను, మధుకర్, జె. మాణిక్యం, యాగ్రాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ కు 7 లక్షల పైగా సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

**కొండాపూర్ ప్రజా జ్యోతిః**
టీజీఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి నివాసంలో ఉన్న పార్టీ కార్యాలయంలో సోమవారం కొండాపూర్ మండలానికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఏడు లక్షల రూపాయలకు పైగా కొండాపూర్ మండలానికి రావడం జరిగిందని పార్టీ మండల అధ్యక్షులు మల్లారెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, పి.మల్లారెడ్డి అన్నారు. మాజీ గొల్లపల్లి సొసైటీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కొండాపూర్ మండల యువజన అధ్యక్షులు, అశోక్ గంగారం గ్రామ అధ్యక్షులు గోపాల్, మారేపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశం



గౌడ్ లబ్ధిదారులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనగనన ప్రక్రియ ను పరిశీలించిన డైరెక్టర్ రమాదేవి

**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 11 :**
భారత మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారంగా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు మెదక్ పట్టణంలో సోమవారం నుండి సెన్సస్ అఫ్ ఇండియా 2027 లో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సెన్సస్ అసిస్టెంట్ డైరెక్టర్ రమాదేవి పట్టణంలోని వివిధ వార్డులలో పర్యటించి ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటి నుండి సమాచారాన్ని సేకరించే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అండ్ చార్జ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి , మేనేజర్ అండ్ అడిషనల్ చార్జ్ ఆఫీసర్, ఫీల్డ్ ట్రైనర్, సంబంధిత వార్డు అధికారులు మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరమ్మ నూతన గ్రహాన్ని ప్రారంభించిన సర్పంచ్

**-కోడి గంగారం**



**కల్హేర్11.మే(ప్రజాజ్యోతిః**సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్ట్ ర్ లోని లబ్దిదారులైన మీసాల లక్ష్మి నూతన గృహప్రవేశం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఈరోజు నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ కోడి గంగారం.. ఉపసర్పంచ్. పెరుమళ్ళ మహేష్. స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు లబ్ధిదారుని యొక్క నూతన ప్రశాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కోడి గంగారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హత ఉండి ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులు వారికి అన్ని రకాల సౌకర్యాలుతో సకాలంలో బిల్లు చెల్లించడానికి ఆస్కారం ఉంటుందని అర్హత ఉన్నవారు కచ్చితంగా నూతన గృహములను కట్టుకోవాలని తెలిపారు.

## ధాన్యం సేకరణలో జాప్యం వద్దు

**తహశీల్దార్ అశోక్**



**కొండాపూర్ ప్రజా జ్యోతిః**
కొండాపూర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ అశోక్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, ధాన్యం సేకరణ ప్రక్రియపై అధికారులను ఆరా తీశారు. గన్నీ సంచులు, రవాణా, టార్పాలిన్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈవో సిరాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అక్షరాస్యతతోనే మహిళా సాధికారత



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి) :**
చదువుకు వయసు అడ్డంకి కాదని, ప్రతి మహిళ అక్షరాస్యురాలు కావాలన్నదే లక్ష్యమని పురకమిషనర్ సాయికుమార్ అన్నారు. సోమవారం మెప్మా, వయోజన విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన అమ్మకు అక్షరమాల – ఉల్లాస్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మెప్మా పీడీ హన్మంత రెడ్డి మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల్లోని నిరక్షరాస్యులను గుర్తించి, వారికి 3 నెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. కనీసం సొంత సంతకం చేసేలా తీర్చిదిద్ది, అనంతరం పరీక్ష నిర్వహించి సర్టిఫికేట్లు అందజేస్తామని తెలిపారు. పురకమిషనర్ లక్ష్మి, టీఎంసీ దేవపాల తదితరులు పాల్గొన్నారు.

## జనగణన - 2027 అధికారులతో తాసిల్దార్ సమీక్ష

కొండాపూర్ ప్రజా జ్యోతి:



మండల పరిధిలో నిర్వహించనున్న జనగణన 2027పై తహాశీల్దార్ అశోక్ సోమవారం మండల కార్యాలయంలో సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనగణన ప్రక్రియలో పాటించాల్సిన సూచనలు, మార్గదర్శకాలను అధికారులకు వివరించారు. వివరాల సేకరణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్ఓ లావణ్య, ఫీల్డ్ ట్రైనర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పగడ్బందీగా జనగణన..

**-కౌడిపల్లి మండలంలో జనగణన షురూ**

**- గ్రామాల్లో జరుగుతున్న హౌస్ లిస్టింగ్ తొలి దశను పరిశీలించిన అధికారులు- 110 హౌస్ లిస్టింగ్ బ్లాక్స్‌కు 85 మంది సిబ్బంది నియామకం- తహసిల్దార్ కృష్ణ**

కౌడిపల్లి ప్రజా జ్యోతి మే11:



పకడ్బందీగా జనగణ చేపట్టాలని తహసిల్దార్ కృష్ణ ఎనిమినేటర్లకు సూచించారు సోమవారం సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ తహసీల్దార్ జి. కృష్ణ , అడిషనల్ సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ ఎం.డి. జహీర్ , ఎంపీఎస్వో నర్సింలు కౌడిపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న జనగణన హౌస్ లిస్టింగ్ తొలి దశ పనులను పరిశీలించారు.జనగణన కార్యక్రమంలో భాగంగా మండలంలో మొత్తం 110 హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ (నూదీం) ఏర్పాటు చేయగా, వాటి నిర్వహణకు 73 మంది ఎన్యూమరేటర్లు మరియు 12 మంది సూపర్వైజర్లు కలిపి మొత్తం 85 మంది సిబ్బందిని నియమించినట్లు తహసీల్దార్ జి. కృష్ణ తెలిపారు.ప్రతి ఆరు మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్‌ను నియమించి పర్యవేక్షణ చేపడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది గ్రామాల వారీగా ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. జనగణన కు ప్రజలుసహకరించాలనివిజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలోఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి వల్ల నేల సారవంతం

**ధర్మసాగర్‌లో రైతులకు శాస్త్రవేత్తల అవగాహన**

**- సేంద్రియ వ్యవసాయం, సమతుల్య ఎరువుల వినియోగంపై సూచనలు**

**- "రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహణ**

కౌడిపల్లి ప్రజా జ్యోతి మే11:



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న "రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో భాగంగా కౌడిపల్లి మండలంలోని ధర్మసాగర్ గ్రామంలో సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల రాజీూాఖ బోధన సిబ్బందికి చెందిన డాక్టర్ విజయలక్ష్మి పాల్గొని రైతులకు పంటల సాగులో అనుసరించాల్సిన ఆధునిక, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై వివరించారు. పంటలలో యూరియా వినియోగాన్ని తగ్గించి, రసాయన ఎరువుల స్థానంలో జీవ ఎరువులు, సేంద్రియ ఎరువులు వినియోగించాలని సూచించారు.పంట మార్పిడి వల్ల నేల సారవంతత పెరగడంతో పాటు నీటి వినియోగం తగ్గుతుందని తెలిపారు. మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని డాక్టర్ విజయలక్ష్మి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలగోని అశోక్ గౌడ్ సత్యనారాయణ రెడ్డి, బాలగోని సంతోష్ గౌడ్ ,మర్రి శ్రీనివాస్ రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి గౌతమి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి :జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి, మే 11:- ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ తెరిచి ఉండటం ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రమాదాలు జరగకముందే వాటిని పరిశీలించి వెంటనే మూసివేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి రోడ్ల డివైడర్లపై ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, పాత ఫ్లెక్సీలను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.సింగూర్ డ్యాం వద్ద బారీకేడ్లు, హెచ్చరిక సైన్ బోర్డులు లేవని తన దృష్టికి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రమాదాలు నివారించేందుకు వెంటనే బారీకేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను 30 రోజులలోపు పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 108 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 23, సంగారెడ్డి డివిజన్‌కు 27, ఆందోల్ డివిజన్‌కు 03, నారాయణఖేడ్ డివిజన్‌కు 27, జహీరాబాద్ డివిజన్‌కు 29 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :సంగారెడ్డి,మే11:- జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల మ్యాపింగ్ పురోగతి ఆశించిన స్థాయిలో జరగడం లేదన్నారు. ప్రస్తుతం కొన్ని నియోజకవర్గాలు మాత్రమే 90 శాతం పురోగతి సాధించాయని తెలిపారు. వచ్చే 15 రోజుల్లో అన్ని జిల్లాలు వేగంగా పని చేసి 90 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియలో తప్పులు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు మ్యాపింగ్ పురోగతి, పంపిణీ చేసిన ఫారాలు, సేకరించిన ఫారాల వివరాలను తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా వీఆర్వోలు, బీఎల్ఓల పేర్లు మరియు ఫోన్ నంబర్లను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో జిల్లాలో యావరేజ్ గా 58% పైగా అయిందని, పటాన్చెరు నియోజకవర్గంలో గత వారం కన్నా ఇప్పుడు కొంత పురోగతి సాధించిందనీ, మరింత పురోగతి సాధించాలని అధికారులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు పరిష్కరించి, ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ పాండు, సంగారెడ్డి ఆర్డిఓ రాజేందర్, తహసిల్దార్ జయరాం, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ (ప్రజాజ్యోతి ) మే 11 :



ప్రజావాణి దరఖాస్తు లను పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ రోజు మొత్తం 67దరఖా స్తుల స్వీకరించారు. అందులో భూ భారతి 17 ,పెన్షన్ 10, హౌసింగ్ 6,ఇతర 36 మొత్తం 67వచ్చిన దరఖాస్తు పరిష్కరించి ఫిర్యాదు దారులకు సత్వరమే న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పిసిఓ ఎల్లయ్య, డిఆర్ఓ శ్రీనివాసరావు, డి ఆర్ ఓఅంబదాసురాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకం

-జనగణన ప్రక్రియలో అందరూ భాగస్వామ్యులు కావాలి
-పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి . రాందాస్ చౌరస్తా వరకు మారథాన్ వాక్ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించిన కలెక్టర్
-జనగణన ట్యాబ్లు ఆవిష్కరించిన - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) 11 మే,2026 :**
జనగణన 2027లో భాగంగా సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.సోమవారం ఉదయం జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు మొదటి దశ జనగణనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలోకలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి మారథాన్ వాక్ కార్యక్రమాన్ని పాల్గొని ఇంటింటి సందర్శనతో అవగాహన కల్పించారు. ప్రజల సహకారంతో కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం జనగణన ట్యాబ్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...చాలా సంవత్సరాల తర్వాత భారతదేశంలో జనగణన చేయడం జరుగుతుందని, 2021లో జనగణన జరగాల్సింది ఉంది కానీ కోవిడ్ కారణంగా జరగలేదని, స్వాతంత్రం వచ్చినప్పటి నుండి చేస్తున్న జనగణన ఇది 16 వసారి, మన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఇది మొదటి జనగణన అని, మొదటి సారి డిజిటల్ విధానంలో ఈ జనగణన నిర్వహించడం జరుగుతుంద ని తెలిపారు. స్వీయగణన అనే విధానం తొలిసారి ప్రవేశపెట్టి జనగణన ప్రక్రియలో నూతన అధ్యాయానికి నాంది పలకడం జరిగిందని పేర్కొన్నారు. మీ కుటుంబ వివరాలను స్వయంగా మీరే నమోదు చేసుకునే చేసుకునే అవకాశం స్వీయ గణన ద్వారా కల్పించారని, ఇందులో 34 ప్రశ్నలు ఉన్నాయని, కేవలం ఐదు నిమిషాల్లో స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. సోమవారం నుండి జనగణన ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరిగి వివరాలను సేకరించడం జరుగుతుందని అన్నారు. అనుభవజ్ఞులైన సిబ్బందిని జనగణన సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లుగా నియమించి వారికి అవసరమైన శిక్షణ అందించడం జరిగిందని వెల్లడించారు. వారికి ప్రత్యేక ఐడీ కార్డులు కూడా జారీ చేశామని, ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించాలని కోరారు. జనగణన పేరుతో ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ఇంటికి వచ్చి వివరాలు అడిగే అవకాశం ఉంటుందని, అలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. జనగణనలో పాల్గొనే సిబ్బందికి జారీ చేసిన గుర్తింపు కార్డుల మీద క్యూ ఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కాన్ చేస్తే అధికారిక వెబ్ సైట్ లో పొంది ఉంచిన వారి పూర్తి వివరాలు వస్తాయని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైన దని, జనగణనలో భాగస్వామ్యులు అయ్యే బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉంటుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధికా భూపతి రాజు, మెదక్ ఆర్డీవో రమాదేవి, డీఎఫ్ఓ జోజి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు క్రీడాభిమాను లు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యం ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;**
గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఎం ఆర్ జీ ఎస్ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించనున్న ప్రహరీ గోడకు ఆయన భూమిపూజ చేశారు. 'బడి బాట' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ పనులతో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.అనంతరం శంకరంపేటలో ఇందిరమ్మ లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి, హౌసింగ్ ఏఈ కౌశిక్, డి ఈ సుభద్ర, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్, అసురి మురళి పంతులు, దానం పల్లి నారా గౌడ్, పేట సర్పంచ్ జంగం రేణుక, ఉప సర్పంచ్ రాజు గౌడ్, సుభాష్ గౌడ్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు..

# నిధులు అవకతవకలపై కలెక్టర్ కు పిర్యాదు

-సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని పాలక వర్గం డిమాండ్
-వరిగుంతం గ్రామంలో గ్రామసభకు సర్పంచ్ గైర్హాజరు
- సర్పంచ్ వైఖరి పై వార్డు సభ్యులు ,గ్రామస్తుల ఆగ్రహం



**కొల్చారం, మే 11,(ప్రజాజ్యోతి ):** గ్రామ సర్పంచ్ ఒంటెద్దు పోకడలపై గ్రామస్తులు, వార్డు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన సోమవారం కొల్చారం మండలం వరిగుంతం లో జరిగింది. సోమవారం ఉదయం గ్రామసభ నిర్వహించను న్నట్లు చాటింపు వేయడం తో గ్రామస్తులు వార్డు సభ్యులు ఉపసర్పంచ్ వీరేశం తదితరులు హనుమాన్ మందిరం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. అయినప్పటికీ సర్పంచ్ గ్రామంలోనే ఉండి గ్రామ సభకు రాలేదు. సర్పంచ్ గ్రామపంచాయతీ పనులు తన ఇష్టం ఉన్న పద్ధతిలో చేస్తున్నట్లు వార్డు సభ్యులు గ్రామసభలు ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించడం పై సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు, వార్డు సభ్యులు ఆరోపించారు. వెంటనే సర్పంచ్ తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని గ్రామాభివృద్ధి విషయంలో పంచాయతీ నిధుల ఖర్చుల విషయంలో వార్డు సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామస్తులు వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. **డిపిఒ కు మరియు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేత:** గ్రామ పంచాయతీ నిధుల అవకతవకలకు పాల్పడిన గ్రామ సర్పంచ్ పై చర్య తీసుకోవాలని డిపిఒ కు మరియు జిల్లా కలెక్టర్ కు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీదేవి,ఉప సర్పంచ్ బాంచ వీరేశం, వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ లు అక్క గారి శ్రీధర్ గౌడ్, నీరుడి లక్ష్మయ్య, లంబాడి చందర్, సహకార సంఘం అధ్యక్షులు చిన్నారపు ప్రభాకర్ ,మాజీ అధ్యక్షులు గుడాల నరసింహులు, మాజీ ఎంపీటీసీ తుడుము రామకృష్ణ, ఎండి సాజిత్ ఖాన్, గ్రామ పెద్దలు ఆకుల పెంటయ్య, జోగిపేట విట్టల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 11:**
శివ్వంపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారురాలు ముద్దగల్ల కవిత-నరేష్ దంపతులు నిర్మించుకున్న నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పాల్గొన్నారు.రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.ప్రజా సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నది తమ ప్రభుత్వమేనని తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత మంజూరు కాబోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి,లక్ష్మీకాంతరావు,కమలాపూర్ సింగ్,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మురళి గౌడ్,దొంతి ఉపసర్పంచ్ శ్రీనివాస్,ప్యాక్స్ డైరెక్టర్ వీరస్వామి,వరలగణేష్,బిచ్చుందుంఅంజయ్య,బిజివురం సత్తయ్య,ప్రభులింగం గౌడ్,మేతుకు మల్లేష్,దావూద్,కమలయ్య, గారి వెంకటేష్,వజ్జ నగేష్,వజ్జ శ్రీనివాస్, వార్డు మెంబర్లు ఈసరవు రాజు,కోల కిషన్,దేవునిబోయన కృష్ణ,సద్దాం,సోను,అంజి,సల్మాన్, కుమ్మరిహనుమంతు,గొల్లయాదయ్య,గొల్ల మహేష్ తదితరులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన కృష్ణ కాంత్

శివ్వంపేట ప్రజాజ్యోతి మే 11:



అనంతపురం జిల్లా గుంతకల్లు మండలానికి చెందిన తిప్పు సుల్తాన్ అనే వ్యక్తి కూతురు పెండ్లి నిమిత్తం ఒక షాప్ లో సరుకులు కొనుగోలు చేసిన వాటికీ అయినా మొత్తం 40000 వేల రూపాయలను చరవాణి ద్వారా పంపగా ఒక్క నంబర్ తప్పు పడి మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గంగాయిపల్లి కి చెందిన పెద్ద దాసరి కృష్ణ కాంత్ ఖాతాలో జమ కాగా గుంతకల్లు కు చెందిన తిప్పు సుల్తాన్ చర వాణి ద్వారా కృష్ణ కాంత్ ను సంప్రదించగా తిప్పు సుల్తాన్ కు తిరిగి 40000 వేల రూపాయలను తిరిగి పంపాడు, తిప్పు సుల్తాన్ కుటుంబం ఆనందంతో కృష్ణ కాంత్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# శివ్వంపేటలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

**- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



శివ్వంపేట ప్రజాజ్యోతి మే 11: శివ్వంపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 83 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే బాధ్యత తనదని అన్నారు.ప్రభుత్వ నిబంధనల మేరకే ఇంటిని నిర్మించుకోవాలని, లేకపోతే బిల్లులు ఆగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.కార్యక్రమంలో శివ్వంపేట మండల ప్యాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,హౌసింగ్ డీఈ ప్రభు,ఎంపీడీఓ వెంకట లక్ష్మమ్మ,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజా రమణ గౌడ్,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్,స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్,వివిధ గ్రామాల సర్పంచులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడుతున్న సంగారెడ్డి డి.ఎస్.పి కొండాపూర్ సి.ఐ,ఎస్.ఐ లపై చర్యలు తీసుకోవాలని

**తెలంగాణ డిజిపి సి.వి ఆనంద్ కు వినతి. గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి**



కొండాపూర్ ప్రజా జ్యోతి: సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, కొండాపూర్ సిఐ సుమన్ కుమార్, ఎస్ఐ సోమేశ్వరి లు అవినీతి అక్రమాలకు పాల్పడు తున్నారని సోమవారం తెలంగాణ డిజిపి కి మాజీ వైయస్సార్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాసిన డిజిపి సివి ఆనంద్ కోరినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ లోని డిజిపి కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ సి వి ఆనంద్ గారికి కొండాపూర్ పోలీస్ ల అవినీతి పై చర్యలు తీసుకోవాలని తొగర్ పల్లి కి చెందిన నేత వైయస్సార్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గౌరి రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కొండాపూర్ సీఐ, ఎస్ ఐ, సంగారెడ్డి డి.ఎస్.పి లు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పారు. తప్పుడు కేసులు, పిడి యాక్ట్ బెదిరింపులతో తనను ఇబ్బందుల గురి చేశారని, పేద ప్రజల వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ లో పేర్లతో జైల్లో వేస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని డీజీపి సివి ఆనంద్ కి వినతి పత్రం అందజేసినట్లు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.

# జిల్లాలో అత్యంత ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ

**-జిల్లా పౌరసరఫరాధికారి నిత్యానంద్ -జిల్లాలో 19206 రైతుల నుండి**

**-90 వేల 685 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు-8326 మంది రైతులకు 96.42 కోట్లు అకౌంట్లో జమ**



మెదక్ (ప్రజాజ్యోతి ),11 మే: మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ముమ్మరంగా సాగుతుందని. జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద మాట్లాడుతూ 533కొనుగోలుకేంద్రాల ద్వారాజిల్లాలో 19206 రైతుల నుండి 90 వేల 685 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని8326 మంది రైతులకు 96.42 కోట్లు అకౌంట్లో జమ చేసినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియ వేగం పుంజుకునేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు రవాణా సంబంధిత విషయాలలో ప్రణాళిక బద్దంగా వ్యవహరించి ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు.

# బండి భగీరథ్‌ను అరెస్టు చేయకుంటే ఆందోళనకు దిగుతాం

**-కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలి**

**- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి**



మెదక్ (ప్రజాజ్యోతి ) మే 11 : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన మైనర్ బాలిక లైంగిక దాడి ఆరోపణల కేసులో పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని అతడిని అరెస్టు చేయాలని లేదంటే పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని మాజీ డిప్యూటీ స్పీకర్ డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మైనర్ బాలికపై జరిగిన ఘటన అత్యంత దారుణమైందని, ఇలాంటి సంఘటనలు సమాజాన్ని కలచివేస్తున్నాయని అన్నారు. బాధితురాలు చిన్నారి కావడంతో ఈ కేసును అత్యంత సున్నితంగా తీసుకుని నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, సాధారణ ప్రజలపై ఒక విధంగా -- అధికార పార్టీల నాయకుల కుటుంబ సభ్యులపై మరో విధంగా వ్యవహరించడం సరికాదని స్పష్టం చేశారు.బండి భగీరథ్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు పోలీసులు అరెస్టు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. తన కుమారుడిని రక్షించేందుకు బండి సంజయ్ కుమార్ తన పదవి ప్రభావాన్ని ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.ముఖ్యమంత్రి నేతృత్వం లోని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సిన ప్రభుత్వమే రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతోందని ఆరోపించారు. నిందితుడు ఎవరి కుమారుడైనా చట్టపరమైన చర్యలు తప్పవని ప్రభుత్వం నిరూపించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనల్లో బాధితులకు న్యాయం జరగకపోతే మహిళలు, చిన్నారుల భద్రత ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు పెరుగుతున్నాయని, ప్రభుత్వం నేరాల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒక కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి తన కుటుంబ సభ్యుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో పదవిలో కొనసాగడం సరికాదన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలంటే ముందుగా ఆయన పదవి నుంచి తప్పుకోవాలని పేర్కొన్నారు.


# శివ్వంపేట జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 15 రోజుల వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం



శివ్వంపేట ప్రజాజ్యోతి మే 11: శివ్వంపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థుల కోసం 15 రోజుల వేసవి శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరం మే 11, 2026 నుండి మే 25, 2026 వరకు కొనసాగనుంది.ఈ శిబిరాన్ని సోమవారం మండల విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాస్,ఉపాధ్యాయులు ప్రసాద్ సార్,చంద్రమోహన్ సార్ పాల్గొన్నారు. మొదటి రోజు 40 మంది విద్యార్థులు హాజరయ్యారు.15 రోజుల ఈ శిక్షణా శిబిరంలో విద్యార్థులకు ఇండోర్ ఆటలు, నృత్యం,యోగ,నైతిక విలువలపై శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి బుచ్చ నాయక్ తెలిపారు.

# మల్కాపూర్ పదో తరగతి టాపర్ విద్యార్థికి రూ. లక్ష పంపిణీ

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




కొండాపూర్ ప్రజా జ్యోతి : పదో తరగతి ఫలితాల్లో 594 మార్కులతో సంగారెడ్డి జిల్లాలో టాపర్గా నిలిచిన కొండాపూర్ మండలం మల్కాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థిని వర్షితకు గౌరవం దక్కింది. ఎల్బీ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు రూ. లక్ష నగదు పురస్కారాన్ని సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యున్నత ప్రతిభ కనబరిచినందుకు వర్షితను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని ఘనతపై గ్రామస్థులు, ఉపాధ్యా యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:సంగారెడ్డి, మే 11:-** జిల్లాలో ఈ నెల 13 నుండి 21 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది.జిల్లా లో ఈ పరీక్షలకు మొత్తం 13,862 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, అందులో మొదటి సంవత్సరం పరీక్షలకు 9,591 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 4,271 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతాయని, ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఫస్ట్ ఇయర్ పరీక్షలు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.పోలీస్, ఆర్టీసీ, రెవెన్యూ, పోస్టల్, మెడికల్ అండ్ హెల్త్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రశ్నపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీసు బందోబస్తు మధ్య తరలించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు చేయడంతో పాటు జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని సూచించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి పరీక్షా కేంద్రంలో రక్షిత మంచినీటి సదుపాయం, పరిశుభ్రమైన వాతావరణం, తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూడాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకు రావద్దని స్పష్టం చేశారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను పరీక్షా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని, పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు రవాణా ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. విద్యార్థులు పరీక్షా సమయానికి ముందుగానే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవిందరామ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను దూషిస్తే ఊరికినేది లేదు

**-రైతులు లోడింగ్ లేక పైగాపులు పడుతున్నారు**

**- రైస్ మిల్లర్స్ ల్యాండ్ రియల్ ఎస్టేట్స్ ఇసుక మాఫియాలకు కాపు కాస్తున్నారు- రైతులకు నష్టం జరిగితే రోడ్ ఎక్కుతాం,,, ఇబ్బందులు ఉంటే మాకు ఫోన్ చేయండి-టిఆర్ఎస్ నాయకుడు చౌదరి సుప్రభాత్ రావు**




**రామాయంపేట ప్రజా జ్యోతి 11:**

జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ కొందరు వాట్సాప్ లో కామెంట్లు పెట్టడం సమంజసం కాదని ఒక పాలన అధికారిని పనికిరాని వారు కొందరు కామెంట్లు పెడుతున్నారని దీనిపై మళ్లీ ఇలాంటి సంఘటనలు ఏర్పడితే ఊరుకునేది లేదని రామాయంపేట బి ఆర్ ఎస్ నాయకుడు చౌదరి సుప్రభాతం అన్నారు ఆయన టిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో అన్నారు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పై అధికారులు కూడా వెంటనే స్పందించాలని ఆయన అన్నారు గతంలో ఎన్నడూ లేనట్టు ప్రస్తుతం రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు రోడ్లపై పోసుకొని సమయానికి లోడింగ్ లేక అనేక కష్టాలు పడుతున్నారని ఇది గతంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా కెసిఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నది అన్నారు ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకపోవడం రైతులను రోడ్డెక్కించడం రైతులకు ఇబ్బందులు కలిగిస్తే ఊరుకునే లేదన్నారు ఇవన్నీ సంఘటనలను హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని ఆయన అధికారులను ప్రశ్నిస్తారని అన్నారు ఎవరికైనా ఇబ్బందులు కలిగితే స్థానిక బి ఆర్ ఎస్ నాయకులకు తెలిపితే దాన్ని రాష్ట్ర స్థాయి నాయకులతో ప్రశ్నిస్తామన్నారు ప్రస్తుతం రైస్ మిల్లర్స్ రియల్ ఎస్టేట్ ఇసుక మాఫియాలు రాజ్యమేలుతున్నాయి అన్నారు వారికే అధికారులు నాయకులు సహకరిస్తున్నారని ఆయన ఆరోపించారు కలెక్టర్ పై కామెంట్ చేసిన వాట్సాప్ లో పెట్టిన వారిపై కేసులు పెట్టాలని ఇంత ముందు ఎవరు కూడా ఇలాంటి చర్యలకు భయపడకుండా చట్టరీత చర్యలకు అధికారులు ముందుకు రావాలని ఆయన కోరారు ఇసుక రియల్ ఎస్టేట్ రైస్ మిల్లర్స్ పై స్టాకు ఉన్న ధాన్యం లెక్కలను కలెక్టర్ సరి చేస్తుందన్నారు దీనిపై ఎవరు అడ్డొచ్చిన టిఆర్ఎస్ పార్టీ ముందుకు వస్తుందన్నారు వీళ్లకు కొందరు ఎమ్మార్వో స్థాయి అధికారులు కూడా కొమ్ముకాస్తున్నారని అందుకే వారిపై కలెక్టర్ పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్.కె హైమద్ మధ్యల రమేష్ అస్నోద్దీన్ దోమకొండ యాదగిరి రొయ్యల నవీన్ వినయ్ సాగర్ అల్లాడి వెంకటి పునీత్ దోమకొండ వంశీ సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ నూతన నిర్మాణ పనులు ప్రారంభం





**జగిత్యాల**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని అయ్యప్ప గుట్టపై గల అయ్యప్పస్వామి దేవాలయ ఆవరణలో త్వరలో నిర్మించబోయే ద్వాదశి జ్యోతిర్లింగ సహిత శివాలయ నూతన నిర్మాణ పనులను సోమవారం ప్రారంభోత్సవం చేశారు. హంపి పీఠాధిపతి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీస్వామి చేతుల మీదుగా నూతన నిర్మాణ పనులకు అంకురార్పణ చేసారు.. ఇందులో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ వైదిక నిర్వహణలో ప్రధాన కలశ స్థాపన, సర్వతోభద్రమండల రచన, వాస్తు, యోగిని, క్షేత్ర మండపరచన, శతరుద్రీయం, రుద్రహోమము, చండీహోమము, మహాలింగార్చన వైదిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి మాట్లాడుతూ ఈ తెలంగాణ ప్రాంతాల్లో ఎక్కడ లేని విధంగా ద్వాదశ జ్యోతిర్లింగాలతో పాటు ప్రధాన శివాలయాన్ని నిర్మిస్తున్నట్లు ఇందుకు గాను 3 నుంచి 4 కోట్ల రూపాయల ఖర్చు అవుతుం దని తెలిపారు. దాతలు సహరించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములై పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి తోటరాజు, కోశాధికారి జుంబర్తి రమేష్, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, నిమిషకవి నాగరాజు, తులసి కృష్ణ, సహాయ కార్యదర్శి శ్రీరాముల శ్రీనివాస్, చలిగంటి వినోద్, కాసు క్రాంతి, గౌరవ సలహాదారులు గడ్డం మధు, బెజ్జారపు రాజు, గాజంగి లక్ష్మిపతి, మంచాల సుధాకర్, రాజలింగం మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, జాల వినోద్, ఎలుగూరి కిరణ్, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, గురుస్వాములు కొత్త సురేష్, గెల్లె గంగాధర్, అల్వాల శ్రీనివాస్, కల్లూరి సాయి, గ్యాద సాయి, నేతి శ్రీకాంత్లు పాల్గొన్నారు.





# బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

**కరీంనగర్**

అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని, బండి సంజయ్ ని మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని సోమవారం ప్లా కార్డులతో మంచిర్యాల చౌరస్థలో నిరసన చేయడం జరిగింది. బీజేపీ నాయకులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఒక మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడడాన్ని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఏఐ ఎఫ్ బి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తీవ్రంగా ఖండించారు. వెంటనే అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు. సామాన్యులకు ఒక న్యాయం ధనవంతులకు, ప్రజా ప్రతినిధులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని ఏద్దవ చేశారు. సామాన్యులు పోలీస్ స్టేషన్ కు వెళ్ళితే న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భగీరథ్‌పై ఫోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం కాకుండా హోంశాఖ, డీజీపీ ఈ కేసు విషయంలో కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు., తక్షణమే అరెస్ట్ చేసి, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి, న్యాయం చేయాలనీ అన్నారు. వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన బాధితురాలి కుటుంబంపైనే కరీంనగర్‌లో అక్రమంగా కేసులు బాణయించి వేదించడం అన్యాయమని అన్నారు. నిందితుడి వేధింపులు, పోలీసుల వేధింపులు తట్టుకోలేక బాలిక రెండుసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలుస్తుందని అన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల భూతాన్ని అంతం చేయాలి

**-రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్ర చట్టం తీసుకురావాలి-ఎర్రోళ్ల మహేష్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు**



**అందోలు, మే11, (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్య పూర్తిగా వ్యాపారంగా మారింది. ప్రభుత్వ నిబంధనను తుంగలో తొక్కుతూ తమ ఇష్టానుసారంగా అధికంగా ఫీజులు ప్రతి సంవత్సరానికి పెంచుతూ తల్లిదండ్రుల పైన అదనమైన భారం మోపుతున్నారు. విద్య అనేది ప్రాథమిక హక్కుగా ఉండాలి. ఒకప్పుడు ఓ విద్యా సంస్థ ఏర్పాటు చేస్తే సేవగా భావించేవారు. కానీ ఈ రోజుల్లో విద్యాసంస్థ ఏర్పాటు చేస్తే సంతలో విద్యను సరుకుగా వేలం వేస్తున్నట్టు ఫీజులు పెంచుతున్నారు, చదువు కోవాల్సిన రోజుల్లో చదువు కొనాల్సిన పరిస్థితి రాష్ట్రంలో ఉంది. ప్రభుత్వాలు ప్రైవేట్ కార్పొరేట్ ఫీజుల దోపిడీపై కేవలం మాటలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. కానీ ఆచరణలో ఫీజుల నియంత్ర చట్టం తీసుకురావడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు పెంపుపై తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు పోరాటాలు చేస్తున్నా యాజమాన్యాల వైపే ప్రభుత్వాలు ఉండడంవల్ల తమ ఇష్టానుసారంగా ఫీజులు పెంపు జరుగుతుంది. నర్సరీ నుండి ఒక విద్యార్థికి కార్పొరేట్ విద్యాసంస్థల్లో 50 వేల రూపాయలు తీసుకుంటున్నారు. ఎల్ కె జి విద్యార్థికి లక్ష రూపాయలు. 1వ తరగతి నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి ప్రయివేటు యాజమాన్యాలు లక్షల్లో ఫీజులు దండుకుంటున్నారు. హాస్టల్ విద్యార్థులకు ఫీజుతో పాటు అదనంగా హాస్టల్ ఫీజు లక్ష పైగా వసూలు చేస్తున్నారు. తెలంగాణ మధ్యతరగతి పేద బడుగు బలహీన వర్గాల తల్లిదండ్రుల పైన కార్పొరేట్ ప్రవేట్ ఫీజులు భారం అధికంగా పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. **తోక పేర్లతో అధనపు ఫీజులు :**తోక పేర్లతో ప్రైవేట్ విద్యాసంస్థలు అకాడమీ ప్రారంభం కాకముందే అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారు. ఈ టెక్నో, ఒలంపియాడ్ ఐఐటి, స్మార్ట్, ఐపీఎల్, మరియు సెంట్రల్ సిలబస్, సీబీఎస్సీ కరికులం పేరుతో రాష్ట్ర బోర్డుతో నడిచే పాఠశాలల్లో వేలాది రూపాయల ఫీజులు దండుకుంటున్నారు. కేవలం అడ్మిషన్ ఫీజు 10వెల నుండి 20 వేల వరకు తీసుకుంటున్నారు, దీనికి అదనంగా ఐఐటి మరియు సీబీఎస్సీ కరికులం బుక్స్ అని 10,000 నుండి. 15వేల రూపాయలు తీసుకుంటున్నారు. అదనంగా బుక్స్, నోట్ బుక్స్ టై, బెల్ట్, సాక్స్, యూనిఫామ్ మా పాఠశాల మాత్రమే తీసుకోవాలి వేరే పాఠశాలలో తీసుకోకూడదు. అదే కాకుండా మేము చెప్పిన బుక్స్ స్టాల్ కు వెళ్లి కొనాలి అని తల్లిదండ్రులను యజమాన్యాలు ఇబ్బందులు పెడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉంది. ఒక విద్యార్థికి ఫీజు కాకుండా సగటున పుస్తకాలు స్టేషనరీ పేరుతో 20 వేల రూపాయల భారం తల్లిదండ్రుల పైన పడుతుంది. తిరుపతయ్య కమిషన్ ప్రకారం విద్యాసంస్థలు ప్రతి సంవత్సరం ఐదు శాతం మాత్రమే లాభాలు తీసుకోవాలి కానీ ఎక్కడ కూడా ప్రభుత్వ నిబంధనలను అమలు చేయడం లేదు. విజిలెన్స్ అధికారులు ప్రైవేట్ స్కూల్లో ఆర్థిక లావాదేవీలపై తనిఖీలు నిర్వహించాలి. కానీ అధికారులు సమగ్రంగా తనిఖీలు చేయడం లేదు. ముడుపులు ముడుతే అన్ని వసతులు ఉన్నాయని రికార్డులు చూపుతున్నారు. తోక పేర్లతో పాఠశాల నడిపించొద్దని ఆదేశాలు ఉన్నా, జిల్లా విద్యాశాఖ అధికారులు చెబుతున్నా వారి ఆదేశాలను లెక్కచేయడం లేదు తోక పేర్లతో నడుస్తున్న పాఠశాలను సీజ్ చేయాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారుల పై ఉంది. **రాష్ట్రంలో జీవో నెంబర్ 37 అమలు లేదు:**రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులు దగ్గరుండి తీసుకుంటున్న ఫీజుల వివరాలు ప్రతి పాఠశాలలో నోటీస్ బోర్డ్ లో పెట్టాలి. కానీ ఏ ఒక్క పాఠశాలలో రాష్ట్రంలో నోటీసు బోర్డులో ఫీజుల వివరాలు తెలియజేయడం లేదు. ప్రైమెరీ విద్యార్థులకు హైస్కూల్ విద్యార్థులకు ఎంత ఫీజు తీసుకుంటున్నారు, ఫీజుల స్ట్రక్చర్ నోటీస్ బోర్డ్ లో పెట్టాలి. కానీ జీవో 37 ను ప్రయివేటు యజమాన్యాలు అమలు చేయడం లేదు. విద్య పూర్తిగా వ్యాపారం మయం అయింది. అక్షరాలకు లక్షల రూపాయల ఫీజుల దోపిడీ జరుగుతున్నా, విద్యాశాఖ అధికారులు కనీసం చర్యలు తీసుకోవడం లేదు. జీవో నెంబర్ 22 ప్రకారం ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హై స్కూల్ విద్యార్థులపై స్కూలు బ్యాగ్స్ రూపంలో అధిక బరువు మోపరాదనే నిబంధనలు ఉన్నా ఒకటవ తరగతి విద్యార్థికి 7- 10 కేజీల బరువు ఉండే విధంగా బ్యాగ్స్ ఉంటున్నాయి. పసిపిల్లలు భుజాలపైన అధిక భారం పడుతుంది. దీనివలన మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రైవేట్ పాఠశాల ఆవరణంలోనే ఏ తరగతి విద్యార్థులకు ఆ తరగతి వద్దనే ఉంచే విధంగా ర్యాకులు ఏర్పాటు చేయాలి. అప్పుడు విద్యార్థులపై భారం తగ్గుతుంది. జీవో నెం 1 ప్రకారం ఫీజులు నియంత్రించాలి. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు ఆకాశాన్ని తాగుతున్నాయి. అక్షరాలకు లక్షల రూపాయల ఫీజులు దోపిడీ జరుగుతుంది. ప్రతి స్కూల్లో ఫీజులు పెంచాలి అంటే తల్లిదండ్రులతో కలిపి గవర్నమెంట్ కమిటీ ఏర్పాటు చేయాలి.

ఒకవేళ ఫీజులు పెంచాల్సి వస్తే తల్లిదండ్రులతో చర్చలు జరిపి పెంచాలి. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉండే డిస్టిక్ ఫీ రెగ్యులేషన్ కమిటీ, డి ఎఫ్ ఆర్ సి, సమావేశం నిర్వహించి జీవో నెంబర్ ఒకటి ప్రకారం ఫీజులను నియంత్రించాలి. కానీ ఎక్కడ కూడా అధికారులు ఫీ రెగ్యులేషన్ కమిటీ నిబంధన ప్రకారం ఫీజులు నియంత్రించడంలో చొరవ చూపడం లేదు. అదేవిధంగా జీవో నెం 91 ప్రకారం డొనేషన్ తీసుకోవడం కూడ నిషేధం ముందస్తుగా ఒక విద్యార్థి అడ్మిషన్ పొందాలంటే విద్యార్థులకు పరీక్ష నిర్వహించి పరీక్షలో తక్కువ మార్కులు వస్తే విద్యార్థుల దగ్గర నుండి అధికంగా డొనేషన్లు తీసుకుంటున్నారు. ఇది చట్ట విరుద్ధం, ప్రతి ప్రవేట్ పాఠశాలలో ప్రభుత్వం ముద్రించిన పుస్తకాలతోనే విద్యార్థులకు బోధన చేయాలి, రాష్ట్రంలో ఫీజులను నియంత్రించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలి. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. ఫీజుల భూతాన్ని తరిమికొట్టాలి. కనీస నిబంధనలు లేకుండా ప్రైవేట్ పాఠశాలలు నూతనంగా ప్రైవేట్ పాఠశాల ఏర్పాటు చేస్తే అనుమతులు మంజూరు చేయకూడదు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని అనుమతులు ఉండాలి. ముందస్తుగా పాఠశాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకునేటప్పుడే అన్ని ఆధారాలతో సబ్మిట్ చేయాలి, విద్యార్థులకు సరిపడా తరగతి గదులు ఏర్పాటు చేయాలి ఆటస్థలం ఉండాలి అర్హత కలిగిన బి.ఎడ్ డీఎడ్, టీచర్లు ఉండాలి, విద్యార్థులు ఆడుకోవడం కోసం క్రీడా స్థలం ఉండాలి, ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేయాలి, పాఠశాలకు బస్సు సౌకర్యం ఉంటే ప్రతి బస్సుకు ఫిట్నెస్ ఉండాలి లేని బస్సులను ఉపయోగిస్తే యజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి, బాల బాలికలకు వేరువేరు మూత్రశాలలు ఏర్పాటు చేయాలి, మెడికల్ వసతి ఉండాలి. అసంపూర్తిగా ఉన్న భవనంలో పాఠశాల నడపరాదు, ఏదో ఒక సొసైటీ పేరు ఉండాలి, విద్యా హక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను అందించాలి కానీ రాష్ట్రంలో ఏ ఒక్క ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఉచిత విద్యను అందించడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రతి పాఠశాలలో 25 శాతంఉచిత విద్య అమలు జరిగే విధంగా చూస్తామని ప్రజాప్రతినిధులు మాట్లాడడం జరిగింది ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యాపారం అవుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే విద్య కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది విద్యా కమిషన్ కూడా రాష్ట్రంలో ఒక ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఏవిధంగా దోపిడీ జరుగుతుందో కూడా ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది.

అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్య వ్యవస్థను ప్రభుత్వమే బలపడే విధంగా చేస్తున్నట్టు రాష్ట్రంలో కనిపిస్తుంది ఎందుకంటే ఈ మధ్యకాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ఎమ్మెల్సీ పాఠశాలను ప్రారంభానికి ముఖ్యఅతిథిగా వెళ్లడం జరిగింది. ఆ పాఠశాలలో కేవలం ఎల్ కె జి, చదువుతున్న విద్యార్థికి 3 లక్షల నుండి 5 లక్షల వరకు ఫీజులు తీసుకుంటున్నారు అంటే విద్య ఏ విధంగా ఉందో ఈ మధ్యకాలంలోనే ఫీజులు పెంచొద్దని హైదరాబాదు భూపాలపల్లి హనుమకొండ కరీంనగర్ ప్రాంతంలో విద్యార్థుల తల్లిదండ్రులే ఫీజుల భారం అధికంగా పడుతుంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము ఫీజులు తగ్గించాలని పాఠశాల ముందు ఆందోళనలు చేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కార్పొరేట్ ప్రవేట్ ఫీజుల దోపిడీ అరికట్టాలి రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి తల్లిదండ్రుల పైన పడుతున్న ఫీజుల భారాన్ని తగ్గించాలి. ఫీజుల భూతాన్ని అంతం చేయాలి. విద్య అనేది ప్రాథమిక హక్కుగా ఉండాలి. విద్య ఉన్నవారికి లేని వారికి మద్య అంతరం తీసుకురా కూడదు. అందరికీ సమానంగా నాణ్యమైన విద్య అందించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. ఫీజుల దోపిడీ అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. లేని పక్షంలో తల్లిదండ్రులు విద్యార్థులు విద్యార్థి సంఘాలు సామాజిక సంఘాలు ఏకమై ప్రభుత్వం పైన పోరాటాలు చేయాల్సి వస్తుంది.వ్యాసకర్త: ఎర్రొల్ల మహేష్

# ప్రజావాణిలో ప్రజల సమస్యలు స్వీకరించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

- ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం
- ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు ఓపికగా విన్న జిల్లా ఎస్పీ
- ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్.హెచ్.ఓలకు ఆదేశాలు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :**
పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎస్పీ వారి సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై ఎస్. హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.